
వారం వారం కథాప్రభ



**వెచ్చటి దుప్పటి మాటున నచ్చినంత సేపు పడుకుందా మనుకున్న రంగడికి నుదుట న నెమలీక పడ్డట్టైంది లీలగా కళ్లు తెరచి చూశాడు. ముద్దుపెట్టి ముచ్చట పోతోంది కళ్లెదురుగా కావేరి.**

రోజువారీ మేలు కొలుపులో భాగంగా బుగ్గలమీద పడే నెమలీక నుదుట కెక్కిందేవిటి చెప్మా అని రంగడి భృకుటి ప్రశ్నార్థకంగా చూసింది.

'ఈవేళ బాల రంగడి పుట్టిన రోజుకదా!' మరో నెమలీకతో సం దేశం అందింది. రంగడి కళ్లు మెరిశాయి.

నిద్రాదేవి కౌగిలి నుండి దిగాడు రంగడు.

కాలకృత్యాలైన తరువాత గిలకబావి గట్టు మీద ముక్కాలి పీట మీదకి మారాడు రంగడు. సమ్మగా సం పంగి నూనె 'అమ్మకడుపు చల్లగా....' అంటూ వచ్చి వాడి తలకెక్కింది. క్షణకాలం మంచుబొమ్మైంది శరీరం. చల్లగా.... హాయిగా....

'మరే! గంగమ్మ నెత్తిమీదకి రాగానే శివుడిలో కూడా ఇదే ఆనందంట' - రంగడి చూపుకి భాష్యం చెప్తున్నట్లుగా కావేరి నోట ముత్యాల్యమాట. ఓ పక్కన సున్నిపిండిలో కొద్దిగా కస్తూరి వేసి వంటి నలుక్కి సంబారం సిద్ధం చేస్తూ, మధ్యమధ్య డేగిసా గిన్నెలో అంట కాగే నీటివైనాన్ని గోరువెచ్చని స్థాయికి చూస్తూ.

రక్తమాంసాలూ - సిరలూ - ధమనులూ





# జంట మోముల సామి

- కూచి సాయిశంకర్

**లాంటి తెలియని పెద్ద మాటలకంటే అనురాగం - అప్యాయతా, సహనం... సాత్వికం...తో నిండిన రూపం కావేరిది. పసుపు రాసుకున్న చందమామ మొహం, దోసగింజ ఎర్రబొట్టూ, కలువల కళ్లూ, పిరుదులు దాటిన వాలుజడా, దానిలో ఒకే ఒక్క రేఖ మందర లాంటి సరంజామా ఉన్నా వాటిని మించిన వైనంతో ఉండే 'అరనవ్వు' కావేరి సొంతం. కావేరి నిజంగా కనకమే. కనక కావేరి.**

'అంతలేసి ఊహలేమిటి 'చిన్నవాడిగా - చితకవాడిగా ఉండి'. బుద్ధిగా, నలుగుపెట్టడానికి శరీరం మారాం చేయక ఉండాలి. ఈవేళ నీ పుట్టిన రోజైనా... ఇది నాకే ప్రత్యేకించిన రోజు. జ్ఞాపకం ఉంచుకో' అనేలా కావేరి రంగడ్ని లాలిస్తూ..... బుజ్జగిస్తూ.... బ్రతిమాల్తూ... బామాల్తూ సత్యభామలా, సత్తెపుకాలపు దానిలా.... రకరకాల భావల్తో, అభినయాల్తో రంగడి తలంటు ప్రహసనం పూర్తి చేసింది.

నిజంగా! తల తేలిక పడింది రంగడికి... ఐనా.... వంచిన తల ఎత్తడు. అవేవో చూపులు... నేలచూపులూ... నింగి చూపులూ... 'అబ్బో! అంతలోనే ఎంత సిగ్గో... భడవకి' అని గ్రహించి రంగడి తలెత్తి కళ్లలో కళ్లు పెట్టి చూసింది...

'అయ్యయ్యో! కుంకుడు పులుసు కళ్లలో కాపురం ఉందా... అమ్మదొంగాకానా ఉండు నీ పన్చెప్తా... ఆయ్... నా రంగడినే బాధపెడతావా హన్న' అనేట్లుగా రంగడి రెండు కళ్లనీ చెర్రొండు ముద్దుల్తో ముంచెత్తింది కావేరి.

చెప్పొద్దూ! 'నెమలీక కన్న మెత్తందేవిటో' అనే ప్రశ్నార్థకాన్ని పీక్కి చుట్టుకున్నాడు బుడిబుడి ఆలోచనలతో రంగడు. ఆ ఆలోచనల్లోనే కళ్లు తెరిచాడు. అరే! పోయిందే... కళ్లలో మంటా... ఎర్ర జీరా... పోయిందే ఎక్కడి కబ్బా!' అని అనుకుంటూండగా... కావేరి ముఖం మీద పడింది దృష్టి.

కిటుకు అర్థమైంది.

'నా కంటి ఎరుపుని లాగేసి తన పెదాల్ని ఎర్ర బెట్టుకుంది... మరి చేదో!' భావం గ్రహించి రంగడి పెదాలపై తన పెదవుల్ని జోకొట్టింది.

'అమ్మయ్యో! ఎంత తీపో.....'

'ఔనుగానీ! కావేరీ!.... చేదుని తీపిచేసే చిట్కా వైద్యం ఎక్కడ నేర్చుకున్నావే?' అని అడిగేయాలను కున్నాడు. ఆ ఛాన్సిస్తుందా. దడాలున పైట చెంగు నెత్తిన వేసి తల తుడిచేస్తోంది. ఆ హాయిలో పడి ప్రశ్న ప్రశ్నగానే మిగిలిపోయింది రంగడి ఊహలో.

చిలకల గొలుసుల ఊయలలో ముఖమల్ బొంత పరచి, మెత్తటి బూరుగు

# మెట్టిన వేళ

## సినిమా

మా పెళ్లైన కొత్తల్లోనే ఉద్యోగరీత్యా వేరింటి కాపురం మాది. నన్ను దిగబెట్టడానికి మా అమ్మగారు వచ్చారు. ఆ వెంటనే మా వారికి టూర్ మీద వెళ్లాల్సి వచ్చింది. ఆయన వచ్చేవరకూ మా అమ్మగారిని ఉండమని చెప్పి వెళ్లారు. ఓ నాలుగు రోజులు గడిచాక ఏమీ తోచక, దగ్గరలో సినిమా హాలుంటే మాట్నీ షోకు వెళ్లాం. సినిమా అయిపోయాక బయటకు వస్తుంటే గేటు దగ్గర మా వారూ, ఆయనతో పాటు మామగారూ - అంతే పై ప్రాణాలు పైనే ఎగిరిపోయాయి. వారం రోజుల వరకూ రానన్న శ్రీవారు నాలుగు రోజులకే మామగారిని వెంట బెట్టుకు వచ్చారు. మా అమ్మగారి సంగతైతే సరేసరి. అల్లుడు, వియ్యంకుల ముందు ఆవిడ తలెత్తుకోలేక పోయారు. నాకైతే ఒకటే వణుకు.

అట్లానే ఇంటికి వచ్చి తాళం తీయబోతే అది కాస్తా జారి కింద కాలువలో పడిపోయింది. దారిన బోతున్న ఒక అబ్బాయి చేత తాళం తీసి కడిగి తలుపు తీసుకుని ఇంట్లోకి వెళ్లేసరికి అరగంట పట్టింది. సినిమా గొడవకు తోడు తాళం బెడదతో నా గుండె దడ మరీ పెరిగిపోయింది. సరే టిఫిను పెట్టి కాఫీ ఇచ్చాను కానీ కంగారు తగ్గలేదు. మా వారు ఏమంటారోనన్న భయమూ తగ్గలేదు. దాంతో అన్నీ అవకతవకలే. అది చూసి మా మామగారు 'అమ్మా పెద్దవారంటే గౌరవం, భయం మంచివే కానీ మరీ ఇంతెక్కువ కాదమ్మా', అన్నారు.

ఇది జరిగి ముప్పై ఏనిమిదేళ్లు కానీ ఇప్పటికీ తలచుకుంటే నవ్వే.

**పరస్వతుల విజయలక్ష్మి**
(న్యూఢిల్లీ)

దూది తలగడ వేసి, రంగడిని దాని కప్పజెప్పి వంటింట్లో కెళ్లింది కావేరి.

అబ్బ! ఎంత తేలికైందో శరీరం దూదిపింజెలా అడ్డెడ్డే! అట్టే శ్రమపడ్డ దాఖలా లేకుండా 'లాల పోయడం' కావేరికి ఏ హస్తవాసి నేర్పిందో... ఆలోచనలలో ఉన్న రంగడికి నీలాకాశంలో విహరిస్తున్న అనుభవం ఎదురైంది హఠాత్తుగా.

కాడగరిటెలో ఎర్రటి చంద్ర నిప్పుల మధ్య నుండి సాంబ్రాణి పొగ తన తలనీ.. దానిపై ఉన్న ఆనప్పువ్వు జుట్టునీ.. చుట్టుముట్టి... ముంచెత్తే స్తోంది.

'ఉక్కిరిబిక్కిరైనా సరే! చెమ్మపోవద్దూ.... లేకపోతే.... 'ఆయి' చేస్తుంది. పుట్టిన్రోజుపూట ఆయీ -గీయా వద్దు... ఒక్క 'హాయి' తప్ప అనేలా కావేరి తన ధోరణిలో పొగ వేస్తోంది. ముందుగా నిజంగా ఉక్కిరి బిక్కిరైనా ఆనక నిఖార్సయిన 'ఏమి హాయిలే... హలా!' ఉంది.

ఎప్పుడో నాయనమ్మ అంటూండగా విన్నట్లు గుర్తు - 'తుమ్మెద రెక్కల జుట్టని'. నాదేకామోసు అనుకుంటున్నాడు రంగడు అంతరంగంలో. అది నిజమనిపించింది అద్దంలో చూసుకొంటే. ఆ అద్దం కావేరి కంటిపాప.


కానీ ఇంతలో చిన్న ఉక్రోషం.

'ఏవిటీతంతు. దీనికి అంతులేదా... పుట్టిన్రో జంటే ఇంత ఆర్భాటం కావాల... కాలం మారుతున్నా ఇంత చాదస్తం... ఏవిటో....' పేద్ద ఊహలు ఊడలు చాస్తున్నాయి. వాటిని కత్తిరించేస్తూ... కావేరి 'కొత్తబట్టలు' తెచ్చింది పసుపు పెట్టి.

'అయ్! నాకు తెలీకుండా ఇవన్నీ ఎప్పుడూ' ఐనా "ఆవిడ ఇష్టం... నేను చెయ్యమంటేనా ఇవన్నీ చేస్తోందా...' బుద్ధిని సక్రమంగా నడిపించి కావేరి ముచ్చటకి ముద్దుగా తల ఊపాడు రంగడు.

కొత్త బట్టల్లో కలకల్లాడుతున్న రంగడిని చూస్తూంటే 'బంగరు మొలతాడు పట్టుదట్టీ' అనే వరస మోహనంగా మెదిలింది కావేరి మదిలో. ఇది గ్రహించి, ఏదో స్ఫురించి....

'అమ్మో! మళ్లీ ఛాన్సు పోదూ' అనుకుంటూ చెంగున వెళ్లి రంగడు చిలకల గొలుసుల ఊయలెక్కి అర్ధశయన మూర్తైయ్యాడు. కావేరిలో అన్నమయ్య కొలువైనాడు ఆక్షణంలో. ఆమె మదిలో



ఆనందరాగం 'ఆహిరై'ంది. రంగడిలో వటపత్ర శాయిని చూసి వయ్యారంగా పాడింది.

'కలికి కావేరి తరగల బాహులతలనే
తలఁగ కిటు రంగమధ్యపు తొట్టెలన్
పలుమారు దను నూఁచి పాడఁగా నూఁగీని
చిరుపాల సెలవితో శ్రీరంగ శిశువు'

పాట కోమలంగా సాగింది... శ్రీరంగ శిశువులా రంగడు తన్మయుడైనాడు. అలా ఉండే కావేరిని తన చెంతకి పిలిచి ముచ్చటైన ముద్దుపెదాల్తో ఆమెకి ముత్యాలపేరు సమకూర్చాడు.

పుట్టిన రోజు కానుక అదేనని అరచేయి గిల్లి బాస చేశాడు 'దుడుకు బుడతడు'. పులకరించి పోయింది కావేరి

'హరి! నా మతిమండా....' అంటూ రంగడిని పొదివి పట్టుకొని దేవుడి మందిరం దగ్గరకు తీసుకెళ్లి ధూపదీపాల సేవ చేయించింది. మెటికల దిష్టి తీసింది. ఆనక మళ్లీ ఉయ్యాలపై కూర్చోబెట్టి 'కవ్వాన కొలువైన పాడి ఆవు వెన్నని వెండి గిన్నెలోకి తీసి, చిక్కని తేనెపానకం అనుపానం చేసి వెండి చెంచాతో రంగడినోటికి కొసరి కొసరి అందించింది. మనసు మరింతగా నిండుతోంది వాడికి. ఆ కళ్ళలో పండువెన్నెల సిరులు పరుగు పెడుతు న్నాయి. కావేరి లాలింపుతో కడుపు నిండింది. కానీ... ఇంకా తినాలనుంది. రంగడి ఆశ కావేరి కర్థమైంది.


అటు - ఇటు చూసి, ఇరుగు పొరుగుల దిష్ఠీ.. తన దిష్ఠీ. ఛ్. కాకీ' అని ఎడంచేతి చిటికెన వేలుతో కళ్ల కాటుకని కూసింత తీసుకొని దిష్టిచుక్క దిద్దింది.

రంగడి మారాం ఆగలేదు వెన్నకోసం. ముక్తా యింపుగా గిన్నెడుగున ఉన్న వెన్నని కాస్తా చివరి పానకం బొట్టుతో రంగరించి గోరుముద్దగా పెట్టింది.

రంగడి మనసు నిండింది. కిలకిలలాడాడు.

ఇన్ని చేసినా కావేరికి తనిచ్చేదేవిటో అర్థం కాలేదు రంగడికి. ఆలోచనలని సాగదీశాడు. నిద్రలోకి జారాడు....

'బొజ్జనిండిన కన్నయ్యని లాలిపుచ్చే ఒజ్జ' కావేరైంది. ఊయలని మంద్ర గతిలోనే ఊపుతోంది.




ఆ కాలం.... సాయంకాలాన్ని తెచ్చింది.

అనుకోని విధంగా రంగడి పుట్టినరోజు తెలుసుకున్న జనం రంగడ్ని ఆశీర్వదించారు. అభినందించారు. కావేరి పెట్టిన మిఠాయి పసందుల్తో వెళ్ళారు.

వారిని పంపి వచ్చి చూస్తే 'బుజ్జి పాపడికి నిద్ర ఎక్కువై పడగ్గదికి చేరాడనిపించిది'. పన్లు ముగించి పడగ్గది కొచ్చింది పాలగ్లాసుతో.

దొంగ నిద్రలో బుగ్గలు సొట్టలు పడేలా నవ్వుతూ వచ్చీరాని కోపం అభినయిస్తున్నాడు రంగడు.

తనుమాత్రం ఏం తక్కువ తిందనీ, కావేరి పాలగ్లాసుతో పక్కన జేరింది. కనీసం ఫక్కుమన్లేదు. దెబ్బకి దెయ్యం వదలి, కొంచెం కొంచెంగా గడియార ముల్లులా తిరిగి తిరిగి బాలహరిణలా రంగడు కావేరి వళ్ళో వచ్చి చేరాడు.

పాలు అందించింది. ముందు భీష్మించినా ఆనక ఓ గుక్క తాగాడు. మొహం వికారంగా పెట్టాడు. గ్లాసుకేసీ, రంగడికేసీ చూసి, విషయం గ్రహించి గ్లాసు పక్కనొపెట్టి, తన పెదవులతో 'తీపి'ని అందించింది కావేరి.

అమ్మ! ఇదే సమయం అని గ్లాసుపాలు అందుకొని గటగటా తాగాడు రంగడు. చుక్క మిగల్చకుండా.

'తీపి సరిపోయిందా!' అన్నట్లు చూసింది కావేరి.

సరిపోదన్నట్లుగా రంగడు కావేరిని అలవోకగా అందిపుచ్చుకొని కౌగిలింత తాయిలం పెట్టాడు. పాపడి తీరు ఈరోజు మరీ శ్రుతి మించుతోందే... ఇలా ఐతే నే నూరుకోను అని ఆ కౌగిలింతకి మరింత గాఢత కలిపింది కావేరి.

భిన్నత్వంలో ఏకత్వం అనుకొంది కిటికీ వెనుకున్న మందార.

"అమ్మదొంగా! రేపటి రోజున మీది చిన్నపిల్లాడి వేషం అని చెప్పింది ఇందుకా.. మొత్తానికి నన్ను చంటాడిని చేసి పుట్టినరోజు చేశావే.... అసాధ్యురాలివే" అన్నాడు రంగడు మొలకమీసం కంటే ముందుకు పొడుచుకొచ్చిన నవ్వుతో.

"ఔనుమరీ! పెళ్ళి జరిగి ఇన్నాళ్ళైనా పిల్లలు లేరనే భావన నా కెందుకూ... మీ రున్నారుగా ఇటు భర్తగా... అటు కొడుకుగా! ఇదే నాకు ఆనందం..... పరమానందం... అర్థమైందా 'జంట మోముల సామీ'' అంది కావేరి చక్రాల్లాంటి కళ్ళ చలమ లూరిస్తూ.

దానికి సమాధానంగా.....

'ఏమని పొగడుదుమే ఇక నిన్నును
ఆమని సొబగుల అలమేల్మంగ' అని పాడుతూ కావేరిని చెంతకు చేర్చి లాలించి, పాలిస్తున్నాడు రంగడనే కావేరి భర్త శ్రీమాన్ శ్రీరంగారావు.

●